batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

19 సెప్టెంబర్ 2026
శనివారం

14 వేలు లంచం తీసుకుంటూ

## ఏసీబీకి చిక్కిన హాస్టల్ వార్డెన్

ఖమ్మం , బతుకమ్మ:ఖమ్మం జిల్లాలో శుక్రవారం ఉదయం ఏసీబీ పంజా విసిరింది. తన వద్ద పనిచేసే ఉద్యోగి వద్ద లంచం తీసుకుంటూ హాస్టల్ వార్డెన్ ను అవినీతి నిరోధక శాఖాధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.?

2లో



# ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు

## స్పీకర్ తీర్పును రద్దు చేసిన హైకోర్టు



2లో

- హైదరాబాద్, బతుకమ్మ

బీఆర్ఎస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేంధర్ కాంగ్రెస్ పార్టీలో చేరికపై కొనసాగుతున్న ఊగిసలాటకు హైకోర్టు బ్రేక్ చేసింది. పార్టీ ఫిరాయిం పును దానం నాగేంధర్ పై శుక్రవారం రాష్ట్ర హైకోర్టు అనర్హత వేటు వేసింది. గతంలో రాష్ట్ర శాసనసభాపతి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. దానం నాగేంధర్ తో పాటు మరికొందరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గతంలో స్పీకర్ కు ఫిర్యాదు చేసిన విషయం తెల్సిందే. అయితే ఆయన పది మంది ఎమ్మెల్యేలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తేన్నారని గులాబీ పార్టీ ప్రజాప్రతినిధులు హైకోర్టులో ఫిటిషన్ దాఖలు చేశారు.

# ఎర్రవల్లిలో మొదలైన భూముల లెక్క!

388 ఎకరాలపై సీఎం ఆరోపణలు
సర్వే నం.325పై అధికారుల దృష్టి

పాత పహాణీలు, మ్యాప్‌లు..శాటిలైట్ చిత్రాల పరిశీలన
రెండవరోజు మార్క్ కుక్ మండలంలో అధికారుల సర్వే



2లో

- గజ్వేల్, బతుకమ్మ

మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం చెరలో దాదాపు 700 ఎకరాల భూములు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేసిన విషయం తెల్సిందే. పేదలకు చెందాల్సిన అసైన్డ్ భూములను కేసీఆర్ కుటుంబం చెరబట్టిందని, దానిపై పూర్తి విచారణ చేసి నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఇచ్చిన ఆదేశాలతో రెవెన్యూ అధికార యంత్రాంగం కదిలింది.

మార్క్ కుక్ మండలంలో రెండవరోజు శుక్రవారం కూడా రెవెన్యూ అధికారులు తనిఖీలు, రికార్డుల పరిశీలన చేపట్టారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల వివాదం ఇప్పుడు రాజకీయ ఆరోపణల దశను దాటి రెవెన్యూ రికార్డుల పరిశీలన, క్షేత్రస్థాయి సర్వే దశకు చేరింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో చేసిన ఆరోపణల అనంతరం మర్కుక్ మండల రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. ఎర్రవల్లి పరిసర భూములకు సంబంధించిన పాత రికార్డులు, సర్వే నంబర్లు, మ్యాపులు పరిశీలిస్తున్నారు.

### 388 ఎకరాలు... ఆరోపణ ఏంటి?

ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లో సుమారు 700 ఎకరాలపై కేసీఆర్ కుటుంబ నియంత్రణ ఉందని, అందులో సర్వే నం.325కు సంబంధించిన సుమారు 388 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఆరోపించారు. ఎంత భూమి చట్టబద్ధంగా కొనుగోలు చేశారు? ప్రభుత్వ భూమి ఎంత? అనే అంశాలను నిర్ధారించి 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇవి ప్రస్తుతం ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు మాత్రమే?అధికారిక సర్వే తుది నివేదిక ఇంకా రావాల్సి ఉంది.



2లో

## ఎల్ నినో పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలి

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనడంలో కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని కోరారు

– హైదరాబాద్, బతుకమ్మ

## పభుత్వం ఏర్పడి మూడేళ్ళయినా నిధులు శూన్యం

అసెంబ్లీలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



2లో

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినా ప్రత్యేక నిధులు విడుదల కాలేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌పై ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రికి మూడు సార్లు లేఖలు ఇచ్చినా స్పష్టత లేదన్నారు.

– హైదరాబాద్, బతుకమ్మ

# ఎమ్మెల్యే దానం నాగేంధర్ పై అనర్హత వేటు

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేంధర్ సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడాన్ని ప్రశ్నిస్తూ ఇది ఎలా ఫిరాయింపు కాదో తెలుపాలని దానం నాగేంధర్ ను కోరింది. అయితే హైకోర్టు మాత్రం దానం నాగేంధర్ ఏప్రిల్ 23, 2024 నుంచి ఎమ్మెల్యే గా అనర్హుడని తీర్పు ప్రకటించింది. సుప్రీంకోర్టులో అప్పిల్ కు గంట అవకాశం ఇవ్వాలని ఆలోపు తీర్పును సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే దానం తరపు న్యాయవాదులు కోరినా హైకోర్టు తిరస్కరించింది. ఎమ్మెల్యేగా దానం నాగేంధర్ వ్యవహరిస్తేన్న ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు హైకోర్టు స్పీకర్, ఈసీకి తెలిపింది.

**సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదు : దానం నాగేంధర్**

తనపై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకు వెళ్లే ఆలోచన లేదని దానం నాగేంధర్ తెలిపారు. ప్రజాక్షేత్రంలోనే ఎన్నికల్లోనే కొట్లాడుతానని అన్నారు. హైకోర్టు తీర్పుపై దానం స్పందించి మాట్లాడుతూ ఖైరతాబాద్ ఉప ఎన్నిక వస్తే ప్రజాక్షేత్రంలోనే ఎన్నికల్లోనే పోరాడుతానన్నారు. ఎన్నికల్లో పోరాడటం కొత్త కాదని, పోరాటాలు చేసే ఈ స్థాయికి వచ్చానని గుర్తు చేశారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నానని, ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

. . . మూడవ ఉప ఎన్నిక ఖాయం

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ ఉప ఎన్నిక ఖాయమైంది. రేవంత్ రెడ్డి సీఎంగా ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్ళలోనే కంటోన్మెంట్ కు ఉప ఎన్నిక వచ్చింది. అక్కడ ఎమ్మెల్యేగా లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వచ్చిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి శ్రీగణేష్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. తర్వాత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ హఠాన్మరణం తర్వాత వచ్చిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన నవీన్ యాదవ్ గెలుపొందరు. ప్రస్తుతం ఖైరతాబాద్ ఉప ఎన్నిక ఖాయమైంది. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేంధర్ పై హైకోర్టు అనర్హత వేటు వేయడంతో పాటు సీటు ఖాళీ అయిందని స్పీకర్ కు, ఎలక్షన్ కమిషన్ కు సమాచారం ఇచ్చింది. తీర్పుపై దానం నాగేంధర్ సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని తెలుపడంతో ఆరు నెలల్లో ఉప ఎన్నిక జరుగనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగనున్న మూడవ ఉప ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్ తన సీటును కాపాడుకుంటుందో లేదో వేచి చూడాలి.

# కామారెడ్డి శివారులో గంజాయి సాగు గుట్టురట్టు



**అరెస్టు...400 మొక్కల సీజ్**

**12 లక్షల విలువైన పంట స్వాధీనం**

**విలేకరుల సమావేశంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు**

కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మల గ్రామ శివారులో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి పంటను భగ్నం చేసినట్లు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన సదాశివనగర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు గాంధారి పోలీసులు తుమ్మల గ్రామ శివారులో వ్యవసాయ శాఖాధికారి సమక్షంలో తనిఖీలు చేపట్టగా పత్తిపంటలో అంతర్ పంటగా గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. గాంధారికి చెందిన మంజసోనుసింగ్, మంజ మద్దిబాయి 3 ఎకరాల 26 గుంటల భూమిని కౌలు తీసుకున్న దానిలో పత్తి పంట వేయగా వాటిలో సుమారు 250 గంజాయి మొక్కలు నాటారు. గాంధారికి చెందిన బస్సీ జోద్రాజ్ 1 ఎకరం 20 గుంటల భూమిని కౌలుకు తీసుకుని దానిలో 150 మొక్కలు నాటినట్లు డీఎస్పీ తెలిపారు. సుమారు 400 పచ్చిగంజాయి మొక్క లను తొలగించి స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ మార్కెట్ ప్రకారం సుమారు రూ.12 లక్షల ఉంటుందని డీఎస్పీ తెలిపారు. వీరు ముగ్గురు అత్యాశతో డబ్బును సంపాదించాలనే ఆశతో ఈ అక్రమ సాగుకు పాల్పడినట్లు విచారణలో తెలిసిందని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ వివరించారు. నిషేదిత గంజాయి, మాదక ద్రవ్యాల సాగు, రవాణా, విక్రయంపై కఠిన చర్యలు తీసుకుంటామని, మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# ఎర్రవల్లిలో మొదలైన భూముల లెక్క!

**రికార్డుల వేట... శాటిలైట్ మ్యాపులతో పరిశీలన**

గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ నేతృత్వంలో రెవెన్యూ, సర్వే అధికారులు మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో భూ రికార్డులను పరిశీలించినట్లు తాజా కథనాలు తెలిపాయి. గతంలో భూముల పరిస్తితి ఎలా ఉండేది, ప్రస్తుతం ఎలా ఉందో తెలుసుకునేందుకు శాటిలైట్ చిత్రాలను కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే క్షేత్రస్థాయి సర్వే సమయంలో కొందరు గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సర్వే నం.325లో తాము దశాబ్దాలుగా సాగు చేస్తున్నామని, అక్కడ దళిత కుటుంబాలు కూడా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయని వారు పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు కేసీఆర్ పట్టా భూమి మేరకే ఉన్నారని కొందరు గ్రామస్థులు వాదిస్తున్నారు. ఇప్పుడు తేలాల్సింది ఒక్కటే...ఎంత పట్టా భూమి??ఎంత ప్రభుత్వ భూమి? ఎవరి పేరుతో ఏ రికార్డు ఉంది? ఏ సమయంలో రికార్డుల్లో మార్పులు జరిగాయి? ఈ ప్రశ్నలకు రాజకీయ ప్రసంగాలు తుది సమాధానం కావు. పాత పహాణీలు, సేత్వార్/సర్వే రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, మ్యాపులు, క్షేత్రస్థాయి కొలతలు కలిపి అధికారిక విచారణ ఏం తేలుస్తుందన్నదే కీలకం కానుంది. శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు ఎర్రవల్లి కేసీఆర్ ఫాంహౌజ్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో దాదాపు 250 ఎకరాలకు పైగా భూములు దళితుల పేరునే ఉన్నాయని రికార్డులతో సహా సోషల్ మీడియాలో పోస్టులు చేశారు.

# రూరల్ ఎమ్మెల్యేను కలిసిన గిరిజన సర్పంచ్‌లు..



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు శుక్రవారం నిజామాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేగులపల్లి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు, గిరిజన తండాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని అభివృద్ధిలో గిరిజన తండాలు వెనుకబడిపోతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు, గిరిజనులు పన్నులు చెల్లించడంలో సైతం అక్కడక్కడ జాప్యం చేస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు, తద్వారా గ్రామాలలో అభివృద్ధి ఆశించిన మేర అందించలేకపోతున్నామని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సుదర్శన్ నాయక్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కి విన్నవించారు, అలాగే రైతులకు ఆన్లైన్ విధానంలో యూరియా సరఫరా చేయడం వల్ల రైతుల్లో వ్యతిరేకత పెరుగుతుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తెచ్చినట్లు సమాచారం, ఎమ్మెల్యే కలిసిన వారిలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సుదర్శన్ నాయక్, జీకే తాండ సర్పంచ్ మైపాల్ నాయక్, రంజిత్ నాయక్ తండా సర్పంచ్ పత్యే రాజు నాయక్, గండి తండా సర్పంచ్ కుమార్ నాయక్, పరశురాం నాయక్, హోరిసింగ్ తదితరులు ఉన్నారుగ

# సదాశివనగర్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అన్నదానం



సదాశివనగర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహానికి శుక్రవారం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన వినాయక ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్సవ నిర్వాహకులకు వినాయక చవితి వేడుకలను సాంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా డీజే లు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్ వినియోగించకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేడుకలు నిర్వహించాలని అవగాహన కల్పించారు. అలాగే నిమజ్జన ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. అన్ని వర్గాల ప్రజల మధ్య శాంతి, సామరస్యం, సోదరభావం.కొనసాగించే విధంగా పండుగను జరుపుకోవాలని పోలీసులు కోరారు.ఈ కార్యక్రమంలో సదాశివనగర్ సిఐ వీరయ్య, సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్, తాడ్వాయి ఎస్సై నరేష్, గాంధారి ఎస్సై మహేందర్, సదాశివనగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సదాశివనగర్‌కు చెందిన రాజు గురుస్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమానికి.గ్రామ సర్పంచ్లు ,దాతలు, భక్తులు, నిర్వాహకులు, గ్రామ ప్రజలందరికీ సదాశివనగర్ పోలీస్ స్టేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్ నినో పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలి

. దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ సదస్సులో పాల్గొనడానికి శివరాజ్ సింగ్ చౌహాన్ శుక్రవారం హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వారిని కలిసి వర్షాభావం, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్ర మంత్రికి వివరించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి అవసరమైన సహకారం అందించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని తెలిపారు. అలాగే తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు. ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి రాష్ట్రానికి అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలన్న ఆలోచనతో 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు. పీఎంఏవైజీ పథకంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రానికి 2 లక్షల ఇండ్లను కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ అందుకు కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్రంలో 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని గత జూలైలో కేంద్రమంత్రికి ఢిల్లీలో వినతిపత్రం అందించిన విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్షల ఇండ్లను కేటాయించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నామని. అలాగే సన్న వడ్లకు రూ.500 బోనస్‌ను అందించి ప్రోత్సహిస్తున్నామని వివరించారు.

# బాన్సువాడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం

**పట్టణ సీఐ తుల శ్రీధర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు**

బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణ సీఐ తుల శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాన్ని నిమజ్జనం కోసం కల్కి చెరువుకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, కౌన్సిలర్ ఖలేఖ్‌తో పాటు పలువురు నాయకులు, పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# పభుత్వం ఏర్పడి మూడేళ్ళయినా నిధులు శూన్యం

**అసెంబ్లీలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

కళాభారతి, మాధవనగర్ బ్రిడ్జి పనులకు బిల్లులు చెల్లించలేక కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారన్నారు. అలాగే నిజామాబాద్ బస్‌స్టాండ్ పరిస్థితి మండల కేంద్రం బస్‌స్టాండ్‌లా ఉందని, దీని అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సహా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందని విమర్శించారు. ఇక జీజీహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిపై గతంలో సమీక్షలు జరిగినా పరిస్థితుల్లో మార్పు లేదన్నారు. ప్రధానంగా ఆసుపత్రి మార్చురీలో ఫ్రీజర్లు లేక దుర్వాసన వస్తోందని, జనరల్ వార్డుల్లోనూ సమస్యలు ఉన్నాయన్నారు. 800 మంది విద్యార్థులకు ఒక బాలికల ప్రభుత్వ పాఠశాల ( పబ్లిక్ స్కూల్ ) ఏర్పాటు ప్రతిపాదన చేసినా నిజామాబాద్‌లో ఇప్పటివరకు ఒక్క ఇటుక కూడా పేర్చలేదని విమర్శించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను బిక్కనూర్ నుంచి తరలించొద్దు



భిక్కనూర్, బతుకమ్మ : కామారెడ్డి నియోజకవర్గం లో ఏర్పాటు చేసే తెలంగాణ ఇంటిగ్రెటెడ్ స్కూల్ ను భిక్కనూర్ నుంచి తరలించవద్దని తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు డిమాండ్ చేసారు. శుక్రవారం మండల కేంద్రంలో టీజీవీపీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్ మాట్లాడుతూ ఏదైతే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ బిక్కనూర్ లో సాంక్షన్ అయిందో దానిని కాసంపల్లి నేషనల్ హైవే పక్కన తరలించడం అనేది సరికాదని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల భిక్కనూరు మండలంలో ఉన్నటువంటి చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఇంటిగ్రేడ్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాసంపల్లికి తరలించే దృష్టిని వెంటనే మానుకొని ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ బిక్నూర్ లోనే ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. దీని వలన భిక్కనూరు చుట్టుపక్కల ఉన్నటువంటి చాలా ప్రాంతాల విద్యార్థులకు సానుకూలంగా ఉపయోగాలు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. వెంటనే ఏదైతే క్యాసంపల్లి ఎన్ హెచ్ హైవే శివార్లో పెట్టాలనుకుంటున్నారో దాన్ని వెంటనే మానుకొని బిక్కనూర్ లోనే స్థలం ఖరారు చేయాలనీ లేనియెడల భిక్కనూరు మండల విద్యార్థులతో రాస్తారోకులు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యోగేష్, నరేందర్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# 14 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన హాస్టల్ వార్డెన్

చర్ల మండలం సత్యనారాయణపురం ఎస్టీ (బాయ్స్ హాస్టల్ (ఐటీ డి ఏ )) హాస్టల్ లో వర్కర్( కుక్) జీతం చేయడానికి వార్డెన్ భూక్యా వాల్ సింహ 14 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కాడు. లంచం ఇవ్వడం ఇష్టం లేని కుక్ ఏసీబీ ని ఆశ్రయించారు. ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మారుమూల ప్రాంతాల నుంచి కూడా ఏసీబీ ఫిర్యాదులు అందుతున్నాయి

# మహిళ హత్య కేసులులో
# భార్యభర్తలకు జీవిత కారాగార శిక్షలు





### తీర్పు వెలువరించిన నిజామాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత లక్ష్మీ

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ : ఒక మహిళను గొడ్డలితో తలపై కొట్టి హత్య చేసిన కేసులో భార్యభర్తలు పాడ్డే గంగాధర్, పాడ్డే గోదావరి లకు రెండు జీవిత కారాగార శిక్షలు విదిస్తూ నిజామాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత లక్ష్మీ శుక్రవారం తీర్పు వెలువరించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం బోర్గం గ్రామ నివాసులైన్ గంగాధర్, గోదావరి, పెంటెవార్ చంద్రకళలు కలిసి ఉపాధిహామీ పథకం పనులకు వెళ్ళేవారు. ఈ నేపథ్యంలో వారి మధ్య ఒక కుటుంబ తరహా సంబంధాలు ఏర్పడడంతో చంద్రకళ, గంగాధర్, గోదావరి లను కొడుకా.. కోడలా.. అని పిలుచుకోసాగారు. వారి ఆర్థిక అవసరానికి చంద్రకళ ఆదుకుని డబ్బులు అప్పుగా ఇచ్చేది.అన్ని అవసరాల్లో తోడుగా నిలిచేది .గోదావరికి ఆరోగ్యం బాగాలేక గంగాధర్ అనేక ఆసుపత్రులలో డాక్టర్లకు చూపించి మందులు వాడిన ఆమె ఆరోగ్యం కుదుట పడలేదు. భార్యభర్తలిద్దరికి మంత్రతంత్రాలు, చేతబడిలపై నమ్మకం బలంగా ఉండటంతో ఎలారెడ్డి మండలం కుమ్మరిగల్లికి చెందిన మంత్రగాడు సయ్యద్ హుస్సేన్ ను సంప్రదించడంతో అతను ఏవేవో మంత్రాలు చేశాడు. ఎంతకు గోదావరి ఆరోగ్యం మంచిగా కాకపోవడంతో భార్యభర్తలిద్దరు మళ్లి సయ్యద్ హుస్సేన్ ను ఆశ్రయించారు. మీకు దగ్గరివారే మీకు మంత్రాలు జేసి గోదావరి ఆరోగ్యం బాగా లేకుండా చేస్తున్నారని, ఆ దగ్గరగా ఉన్న వారిని చంపివేస్తే ఆరోగ్యం బాగుపడుతుందని హుస్సేన్ తెలపడంతో వారిద్దరి అనుమానం చంద్రకళ వైపు మళ్ళింది. మా ఇంటికి వస్తూ మా ఆరోగ్యం బాగుండకపో వడానికి చంద్రకళనే కారణమనుకుని అనుమానం పెంచుకుని తమ అవసరానికి డబ్బులు ఇచ్చిన ఆమెను అంతం చేస్తే డబ్బులు కూడా ఇవ్వనవసరం లేదని భార్యభర్తలు కుట్ర పన్నారు. వారి కుట్రలో భాగంగా చంద్రకళ ను 2024?ఏప్రిల్ 10న ఇంటికి రావలసిందిగా ఫోన్ లో కోరారు. బిడ్డా నువ్వే ఇంటికి వచ్చి తీసుకుపోరాదు అని ఆమె తెలపడంతో గంగాధర్ తన మోటారు బైక్ పై వెళ్లి ఆమెను ఇంటికి తీసుకువచ్చాడు. గంగాధర్, గోదావరి,చంద్రకళ ముగ్గురు కలిసి వారింటిలో కల్లు తాగారు. అమ్మ నీకు డబ్బులు ఇచ్చేది ఉన్న కదా మొత్తం 27వేలు అని సాటాపూర్ గ్రామంలోని బ్యాంక్ కు పోయి తీసుకవస్తానని నమ్మించి సాయంత్రం వచ్చిన గంగాధర్ కొంతసేపటికి ఇంటి హల్ లో కూర్చున్న చంద్రకళ తలపై గొడ్డలితో బలంగా మూడు,నాల్గుసార్లు కొట్టడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది.ఆమె మీదున్న బంగారు, వెండి ఆభరణాలు తీసుకుని దాచుకున్నారు. ఆమె మృతదేహాన్ని ఒక సంచిలో ఉంచి దాన్ని బర్రెల కొట్టంలో దాచారు. రక్తాన్ని నీళ్లతో కడిగివేసి రాత్రి సమయంలో ఆ సంచికి నల్లని మరొక సంచిని చుట్టి ఎవరికి హత్య విషయం తెలియవద్దని బావించిన భార్యభర్తలు బైక్ ను గంగాధర్ నడుపగ బైక్ మధ్యలో శవం ఉన్న సంచి పెట్టి వెనుక గోదావరిని కూర్చుండబెట్టుకుని అర్ధరాత్రి సమయంలో నవీపేట్ మండల పరిధిలోని భరత్ నగర్ తాండా వద్దగల అలిసాగర్ లిఫ్ట్ కేనాల్ నీళ్లలో మృతదేహాన్ని వేశారు.తిరిగి ఇంటికి వచ్చిన వారు శవానికి ఉపయోగించిన కొన్ని వస్తువులను, చంద్రకళకు అప్పు తీసుకున్నపుడు రాసిచ్చిన ప్రామీసరి నోట్ ను, ఆమె చెప్పులను, ఫోన్ ఇంటికి దగ్గరగా ఎండు గడ్డిలో కాల్చివేశారు. హత్యకు ఉపయోగించిన గొడ్డలిని పొలంలో ఒక దగ్గర భూమిలో దాచిపెట్టారు. సదరు హత్య నేర అభియోగాలు కోర్టు నేర న్యాయ విచారణలో రుజువు అయినట్లు సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ తన తీర్పులో పేర్కొన్నారు. భారత శిక్షస్మృతి సెక్షన్ 302?హత్య నేరంకుగాను జీవిత కారాగార శిక్ష, సెక్షన్ 120(బి) హత్య చేయడానికి నేరపూరిత కుట్ర చేసినందున జీవిత కారాగార శిక్ష, సాక్ష్యాలను తారుమారు చేసినందుకుగాను ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష?సెక్షన్ 404?మృతి చెందిన వారిపైన ఉన్న ఆస్థిని నిజాయితీ లేకుండా మోసపూరితంగా తీసుకోవడం నేరంకుగాను మూడు సంవత్సరాల కఠిన జైలుశిక్ష లు విదిస్తూ జడ్జి తీర్పును ప్రకటించారు.శిక్షలన్నీ ఏకకాలంలో అనుభవించాలని సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ తమ తీర్పులో పేర్కొన్నారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

# నిర్లక్ష్యం నీడన యూనిఫాంలో పంపిణీ.







బతుకమ్మ. పిట్లం. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఏకరూప దుస్తుల పంపిణీలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు విద్యార్థులకు చేరలేవు. స్కూల్ ప్రారంభమై కొన్ని నెలల గడుస్తున్నప్పటికీ వెలుగు ఆఫీస్ లో విద్యార్థుల కోసం తయారుచేసిన దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్లక్ష్యం నీడన కొనసాగుతుంది . పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించడానికి దుస్తుల తయారీ కోసం ఐకెపి డ్వాక్రా గ్రూపులకు ప్రభుత్వం కేటాయించింది. నిర్ణీత సమయంలో గ్రూప్ సభ్యులు అందించి నప్పటికీ వాటిని పంపిణీ చేయాల్సిన దుస్తులు విద్యార్థులు పాఠశాల ప్రారంభమై నెలలు గడుస్తున్నప్పటికీ అవి ఐకెపి కార్యాలయంలోనే నిర్లక్ష్యం నీడను పడి ఉన్నాయి. వాటిని విద్యార్థులకు అందించాలన్న ఆలోచన సైతం అధికారులు మరిచినట్లు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన ఏకరూప దుస్తులను పంపిణీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు మండల ప్రజలు కోరుతున్నారు.

# సీసీ కెమెరాలు 100 మంది పోలీసులతో సమానం.

### నేర నియంత్రణలో సీసీ కెమెరాలదే కీలక పాత్ర.
### జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర.

బాన్సువాడ బతుకమ్మ : కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.గ్రామాల్లో నేరాలు జరగకుండా ముందస్తుగా నిరోధించడంతో పాటు, నేరం జరిగిన అనంతరం నిందితులను గుర్తించ డంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయని ఎస్పీ తెలిపారు.దొంగతనాలు, గొడ వలు, ఇతర అసాంఘిక ఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలు పోలీసులకు బలమైన ఆధారాలుగా ఉపయోగపడతాయని అన్నారు. గ్రామాల్లో ప్రజలు భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామంలోని ప్రధాన ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచే అవకాశం ఉంటుందని ఎస్పీ



పేర్కొన్నారు. ప్రజలు, గ్రామ పెద్దలు, యువత కలిసి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని సూచించారు.

## జీజీహెచ్ కార్మికుల సమస్యలు సలహాదారులు సుదర్శన్ రెడ్డికి ఏఐటీయూసి వినతి



హైదరాబాద్, బతుకమ్మ : జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి స్వగృహంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ కలిసి సమస్యలతో కూడా వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిజిహెచ్ లో ప్రతిరోజు ఓపి 2500, ఐపి 200 పెరిగినందున ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదన్నారు. గతంలో 750 పడకలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం చేసిన బడ్జెట్ కేటాయించలేకపోవడంతో సిబ్బందిని పెంచలేదన్నారు. కానీ ప్రస్తుతం పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి పని భారం పెరిగి అనారోగ్యాల పాలవుతున్నారని కావున వెంటనే బడ్జెట్ కేటాయించి, కార్మికుల వేతనాలు పెంచడంతోపాటు, కార్మికుల సంఖ్యను పెంచుతూ ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు వారు తెలిపారు.

## భూంపల్లి గ్రామంలో లయన్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



సదాశివనగర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామంలో లయన్స్ యూత్ వద్ద అన్నదానం కార్యక్రమం. గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని. లయన్స్ యూత్ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. 15 సంవత్సరాల నుండి గణేష్ నవరాత్రుల ఉత్సవాలు భజన భక్తి పాటలు. భక్తిశ్రద్ధలతో 9 రోజులు గణనాథునికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ యూత్ సంఘ సభ్యులు మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకొని ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. గణనాథుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్నప్రసాద వితరణకు వారి కాడి చంద్రకాంత్ రావు దాతగా వ్యవహరించారు . ఈ కార్యక్ర మంలో లయన్స్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తుపాకి పేలి ఆర్ఐ మృతి



నిజామాబాద్ క్రైం,బతుకమ్మ :నిజామాబాద్ అర్మ్డ్ రిజర్వు పోలీస్ విభాగం లో పనిచేస్తున్న ఇన్స్ పెక్టర్ సతీష్ గన్ మిస్ ఫైర్ అయి మృతి చెందారు. ఈ సంఘటన శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. ఏఆర్ హెడ్ క్వార్టర్ లో ఉంటున్న ఇన్స్ పెక్టర్ సతీష్ (40)తన సర్వీస్ రివాల్వర్ తో క్లీన్ చేస్తుండగా మిస్ ఫైర్ అయి మృతి చెందినట్లు తెలిసింది.గన్ కాల్పులు శబ్దంతో అక్కడ కి చేరుకున్న ఇతర సిబ్బంది సతీష్ రక్తపు మడుగులో ఉండి చనిపోయినట్టు గుర్తించి అధికారులకు సమాచారం అందించారు.ఘటన స్థలాన్ని అధికారులు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. సతీష్ స్వస్థలం ఖమ్మం జిల్లా కారేపల్లి అని సమాచారం. సంఘటన స్థలాన్ని నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సందర్శించారు. సతీష్ మృతదేహంపై పుష్ప గుచ్చులు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో అదనపు డీసీపీ అడ్మిన్ శుభం ప్రకాష్, నిజామాబాదు ఏసీపి ప్రకాష్, ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి, బోధన్ ఎసిపి శ్రీనివాసులు, ఏ.ఆర్ ఏసిపి కృష్ణ స్వామి, సీ.సి.ఎస్ ఏసిపి శ్రీశైలం, టాస్క్ ఫోర్స్ ఎ.సి.పి నరేందర్, సి.టీ.సి ఎ సి పి రాజశేఖర్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి, మల్లేశం, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీను, యావత్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తాడికల్ జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం

### డిచ్ పల్లి లో పని చేసే ముగ్గురు ట్రాన్సకో ఉద్యోగుల దుర్మరణం



హుజురాబాద్, బతుకమ్మ : కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ వద్ద జాతీయ రహదారి 563 పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్ పై మారమ్మత్తులకోసం ఆగిన లారిని.. వెనుక నుంచి వచ్చిన కార్ దికొట్టింది. ఈసంఘటన గురువారం రాత్రి జరిగింది. నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం యానాం పల్లి లోని 400 కేవి సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న ట్రాన్స్కో ఉద్యోగులు ముగ్గురు దర్మరణం చెందారు. అందులో లైన్ మెన్ ప్రభు (నిజామాబాద్ వాసి), జూనియర్ లైన్ మెన్ విశ్వశ్వర్ రావు (వరంగల్), వాచ్ మెన్ సుధాకర్ (డిచ్ పల్లి మండలం నడిపల్లి) కి చెందిన ముగ్గురు స్పాట్ లొనే మృతి చెందారు. లైన్ మెన్ లు ప్రవీణ్, మురళి లు గాయపడగా కరీంనగర్ జనరల్ ఆసుపత్రి కి తరలించారు. ప్రమాదం జరిగినప్పుడు కార్ కు ముందు భాగం లో ఎయిర్ బ్యాగ్ లు తెర్చుకోవడం తో ముందు భాగం లో కూర్చున్న ఇద్దరు సేఫ్ గా బయట పడ్డారు..శంకర పట్నం పోలీస్ లు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదం లో ముగ్గురు ట్రాన్స్ కో ఉద్యోగులు దుర్మరణం, మరో నలుగురు గాయాలు పాలు కావడం తో కరెంట్ డిపార్ట్ మెంట్ లో విషాదం నింపింది.

## వైభవంగా శ్రీ చౌడేశ్వరి గణేష్ నిమజ్జన శోభయాత్ర..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి గణేష్ మండలిలో కొలువుతీరిన గణనాథుడు ఐదు రోజుల పాటు పూజలందుకున్నాడు. శుక్రవారం గణేష్ నిమజ్జన శోభయాత్రను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. గణనాథునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శోభయాత్ర ప్రారంభించారు. ఈ శోభయాత్ర ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అనంతరం గణనాథున్ని గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ శోభయాత్రలో గణేష్ మండలి అధ్యక్షులు బల్మి ఉమాకాంత్, ఈర్వ క్రాంతి, ఈర్వ అవినాష్, కాట్రపు సాగర్, ఈర్వ అనిరుద్, బల్మి ప్రణయ్, కాట్రపు ప్రసాద్, మేడం రాకేష్, సుమిత్ రెడ్డి, ఈగ వినయ్ కుమార్, అడప సాయిలు, ఉప్పు సాగర్ ఈశ్వర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దానం పై "హైకోర్టు తీర్పు" పట్ల హర్షం



నిజామాబాద్ లీగల్, బతుకమ్మ : దానం నాగేందర్ శాసన సభ్యునిగా అనర్హుడని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పు చెప్పడం పట్ల భారత రాష్ట్ర సమితి నిజామాబాద్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ దాదన్నగారి మధుసూదన్ రావు హర్షం వ్యక్తం చేశారు. భారాస నుండి శాసనసభ్యునిగా గెలిచి, శాసనసభ్యత్వానికి రాజీనామా చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేయడం బహిరంగ పార్టీ పిరాయింపేనని హైకోర్టు తీర్పుతో స్పష్టమైందని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవలసిందిపోయి అధికార పార్టీకి అండగా మిగిలిపోవడం శోచనీయమని పేర్కొన్నారు. బహిరంగ సాక్ష్యాలు దానం కాంగ్రెస్ పార్టీ పిరాయింపును ధ్రువ పరుస్తున్న రేవంత్ రెడ్డి అడుగులకు స్పీకర్ అనుగుణంగా నడవడమే ప్రజాస్వామ్యానికి చేటు తెచ్చిందని ఆయన తెలిపారు. భారాస నుండి పార్టీ పిరాయించిన మిగతా శాసభ్యులకు దానం గతే పడుతుందని ఆయన అన్నారు.

## ఇందిరమ్మ కుట్టుమిషన్ల దరఖాస్తుల గడువు పొడగింపు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ ప్రభుత్వం బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడానికి అమలు చేస్తున్న ఇంటింటా ఇందిరమ్మ కుట్టుమిషన్ల పథకానికి దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 30 వరకు పొడగించినట్లు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఆటోమెటిక్ కుట్టుమిషన్ల నూరు శాతం సబ్సిడీతో ఆన్ లైన్ లో దరఖాస్తులను ఈ నెల 30 వరకు http://tgobmms.cgg.gov.in వెబ్ సెట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి తెలిపారు. నిరుద్యోగ మహిళలు, పేదలు, నిరధారణకు గురైన వితంతు, ఒంటరి, వికలాంగులకు, అనాథ మహిళలకు, మేర కులస్తులకు, ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కచ్చితంగా తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే, 5వ తరగతి పాసైన వారికి అవకాశమని తెలిపారు. కుటుంబ వార్షిక ఆధాయం గ్రామీణ ప్రాంతాల్లో 1,50,000, పట్టణ వాసులకు రూ.2,00,000లకు లోబడిన వారు అర్హులన్నారు.

# నిమజ్జన రూట్‌మ్యాప్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర.

### భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు.. అధికారులకు ఎస్పీ కీలక ఆదేశాలు... ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జారిపాలి.



బాన్సువాడ బతుకమ్మ : వినాయక నిమజ్జన ఉత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు.శుక్రవారం బాన్సువాడ పట్టణంలో వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. పాత బాన్సువాడ చావిడి నుంచి కల్కి చెరువు వరకు ఉన్న నిమజ్జన రూట్‌మ్యాప్‌ను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఊరేగింపు మార్గంలో ఇరుకైన ప్రాంతాలు, ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ వైర్లు తదితర అంశాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వినాయక నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఊరేగింపు సజావుగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణ, అవసరమైన చోట వాహనాల మళ్లింపు వంటి చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు.నిమజ్జన రూట్‌లో విద్యుత్ వైర్లు, స్తంభాలను ముందుగానే పరిశీలించి ప్రమాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. జనసమ్మర్థం ఎక్కువగా ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అదనపు పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.వినాయక ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు, భక్తులు పోలీసు, అధికార యంత్రాంగానికి సహకరించాలని ఎస్పీ కోరారు. ఊరేగింపు సమయంలో క్రమశిక్షణ పాటిస్తూ అధికారులు సూచించే నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ విట్టల్ రెడ్డి, పట్టణ సీఐ తుల శ్రీధర్, రూరల్ సీఐ తిరుపతయ్య, ఆర్డీవో రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గోవు గంగాధర్, పలువురు నాయకులు, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, విద్యుత్, ఆర్అండ్‌బీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కేతయ్య స్వామి" విగ్రహానికి నివాళ్ళు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నగరంలోని వినాయక్ నగర్ లోని అమరవీరుల పార్కులో ప్రపంచ వెదురు దినోత్సవా న్ని పురస్కరించు కుని మహేంద్రుల ఆరాధ్య దైవం "శ్రీ కేతయ్య స్వామి" విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ మహేంద్ర సంఘం జిల్లా నాయకులు, చేతి వృత్తిదారు లైన మహేంద్రులకు ఎన్నో సమస్యలు ఉన్నాయని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. హరితహారం లో వెదురుని ప్రోత్సహించాలి, అడవులకు రక్షణగా వెదురు వృక్షాలను పెంచాలని, అదేవిధంగా ప్రతి నియోజక వర్గంలో మహేంద్రు లకు ఒక ఐదు ఎకరాల భూమి కేటాయించి దానిలో వెదురు పంటను పండించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒక్కసారి వెదురు పంట కొస్తే దాదాపు 50 సంవత్సరాలు వెదురుని పండించవచ్చని అన్నారు. నాణ్యమైన వెదురు దొరకక మహేంద్రులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అస్సాం రాష్ట్రం లాంటి సుదూర ప్రాంతాల నుండి వెదురుని తేవడానికి రవాణా ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయన్నారు. మహేంద్రుల చేతి వృత్తిని బ్రతికించాలంటే ప్రభుత్వాలు ప్రతి నియోజకవర్గంలో ఒక అయిదు ఎకరాలు కేటాయించి అందులో వెదురు చెట్లను పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు, దర్శనం దేవేందర్, బగ్గలి అజయ్, కొట్టూర్ చంద్రకాంత్, శ్రీలత, పద్మ, బాలన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బాన్సువాడలో హెడ్ పోస్టాఫీస ఏర్పాటు చేయాలి

### కేంద్ర మంత్రికి బీజేపీ నాయకుడు కోనేరూ శశాంక్ వినతి

రుద్రూర్, బతుకమ్మ : బాన్సువాడ ప్రాంత ప్రజలకు మెరుగైన పోస్టల్ సేవలు అందించేందుకు ప్రస్తుత బాన్సువాడ సబ్ పోస్టాఫీస్‌ను హెడ్ పోస్టాఫీస్‌గా అప్‌గ్రేడ్ చేయాలని బీజేపీ బాన్సువాడ నియోజకవర్గ నాయకుడు కోనేరూ శశాంక్ కేంద్ర గ్రామీణాభివృద్ధి,కమ్యూనికేషన్స్ (పోస్టల్) శాఖ సహాయ మంత్రి డా. చంద్రశేఖర్ పెమ్మసానిని కోరారు.బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంతో పాటు మున్సిపాలిటీ, రెవెన్యూ డివిజన్ కేంద్రంగా అభివృద్ధి చెందిందని, సబ్–కలెక్టర్ స్థాయి పరిపాలనతో పాటు డీఎస్పీ స్థాయి పోలీస్ వ్యవస్థ కూడా ఇక్కడ ఉందని తెలిపారు.బాన్సువాడ హెడ్ పోస్టాఫీస్ పరిధిలో మిర్జాపూర్, బీర్కూర్, బిచ్కుంద, జుక్కల్, మద్నూర్, పిట్లం, నిజాం సాగర్, యల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, గాంధారి తదితర 10 సబ్ పోస్టాఫీసులతో పాటు సుమారు 90 బ్రాంచ్ పోస్టాఫీసులను చేర్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ ప్రాంతాల మొత్తం జనాభా సుమారు 5.20 లక్షలు అని వివరించారు. ప్రస్తుతం ఈ పోస్టాఫీసులు కామారెడ్డి హెడ్ పోస్టాఫీస్, నిజామాబాద్ హెడ్ పోస్టాఫీస్ పరిధిలో ఉండటంతో పరిపాలనా పనులు, నగదు రవాణాలో అధిక దూరం ఎదురవుతోందని తెలిపారు. ముఖ్యంగా ఆసరా పెన్షన్లు,ఇతర సంక్షేమ పథకాల నగదు చెల్లింపుల్లో ఆలస్యం, నిర్వహణాపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు.?బాన్సువాడ పోస్టాఫీస్ ఇప్పటికే శాశ్వత ప్రభుత్వ భవనంలో, తగినంత స్థల సౌకర్యంతో పనిచేస్తున్నందున హెడ్ పోస్టాఫీస్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి అనుకూలంగా ఉందని తెలిపారు. బాన్సువాడ హెడ్ పోస్టాఫీస్ ఏర్పాటు చేస్తే పరిపాలనా పర్యవేక్షణ,నగదు నిర్వహణ,ప్రజలకు సేవల అందుబాటు మెరుగుపడటంతో పాటు కామారెడ్డి, నిజామాబాద్ హెడ్ పోస్టాఫీసులపై ఉన్న దూరప్రాంత పరిపాలనా భారం కూడా తగ్గుతుందని కోనేరూ శశాంక్ పేర్కొన్నారు.కేంద్ర మంత్రి ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాన్సువాడ హెడ్ పోస్టాఫీస్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## తాళ్ల రాంపూర్ పంచాయితీలో ఇంచార్జ్ సర్పంచ్ చే గ్రామసభ ఏర్పాటు

ఏర్గట్ల;, బతుకమ్మ, తాళ్ల రాంపూర్ గ్రామపంచాయతీ లో ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో గ్రామ సమృద్ధి మరియు స్థితి స్థాపక ప్రణాళిక (వి.పి.ఆర్.పి)లో భాగంగా శుక్రవారం రోజున గ్రామసభ ఏర్పటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు మహిళా మండలి సీఏలు గ్రామాభివృద్ధికి సహకరించి మన గ్రామ సమృద్ధి మరియు స్థితిస్థాపకత ప్రణాళికను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి,ప్రశాంత్, కారోబర్ సాయిరాం, మహిళా మండలి సీఏలు ఉత్కం నవనీత, లలిత,పి, హెచ్,సి,శరణ్య,ఆశ కార్యకర్తలు,అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రైతులకు ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకూడదు

### అదనపు కలెక్టర్ భుజంగరావు

### ధాన్యం కొనుగోళ్లపై కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ, సన్నాహక సమావేశం






నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు,కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో శుక్రవారం సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను నిర్వహించనున్న నిర్వాహకులతో సన్నాహక సమావేశం, శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా,పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఏమైనా సమస్యలు గమనించిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని. అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట గోడౌన్లకు తరలించేలా తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్,?సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్,?ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగుబాయి, తూనికలు కొలతల శాఖ అధికారి షుజాత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ జిల్లా నూతన కార్యవర్గానికి సన్మానం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా నూతన కార్యవర్గానికి నిజామాబాద్ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించిన నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గంలోని జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ విభాగాల అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, టౌన్ అధ్యక్షులు ఘనంగా సన్మానించారు.జిల్లా అధ్యక్షుడిగా ఏలేటి నవీన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొంత ప్రవీణ్, నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ గా కందేటి మౌనిక రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ గా అలీం, రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ గా నరేష్ నాయక్, నిజామాబాద్ టౌన్ ఇంచార్జ్ గా యెండల ప్రసాద్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ రజక్, అర్బన్ మైనార్టీ ఇంచార్జ్ గా షాన్వాజ్, బంజారా జిల్లా అధ్యక్షుడిగా ప్రేమ్ నాయకు గా నియమించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు తీసుకున్న జిల్లా కమిటీ తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవితకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు టీఆర్ఎస్ పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తూ ,ప్రజా వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ కార్యక్రమాలను చేపడుతామని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అవంతి కుమార్, సొసైటీ చైర్మన్ మగరి హన్మాండ్లు, శ్రీనివాస్ గౌడ్ సంతోష్, యువనాయకులు దినేష్, సాయి నిఖిల్, మహేష్ ,నికిత్ ,ఆశిష్ ,రేఖ ,శోభ ,తదితరులు ఉన్నారు.

# సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామానికి 5 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శుక్రవారం ప్రోసిడింగ్ పత్రాలను మల్లాపూర్ ఉపసర్పంచ్ హరీష్ గౌడ్ కు అందించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్న గంగా ధర్ ఆధ్వర్యంలో ఆర్డర్ కాపీని అందించి నాణ్యత ప్రమాణాలతో కూడిన విధంగా మురికి కాలువ.లేదా సిమెంట్ రోడ్డు నిర్మించుకోవాలన్నారు, కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ఎమ్మెల్యేను కలిసిన వారిలో మల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

### అరెకటికె సంఘం ఆధ్వర్యంలో

## ఘనంగా వినాయక నిమజ్జనం



బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలో అరెకటికె సంఘం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. సంఘం అధ్యక్షులు వంకర్ నాగనాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.భక్తులు గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, ప్రత్యేక వాహనంపై వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.అనంతరం కల్కి చెరువులో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా అరెకటికె సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఐదు రోజుల పాటు గణేష్ ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి సంఘం అధ్యక్షులు వంకర్ నాగనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

## చీటింగ్ కేసులో లక్కంపల్లి సర్పంచ్ సంతోష్ గౌడ్ అరెస్ట్

### సంతోష్ గౌడ్ ను రిమాండ్ కు తరలించిన పోలిసులు మరొకరిని విచారిస్తున్నట్లు సమాచారం

మాక్లూర్, బతుకమ్మ: నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం లక్కంపల్లి గ్రామా సర్పంచ్ బొల్లపల్లి సంతోష్ గౌడ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. మాక్లూర్ మండలం మాణిక్ బండార్ శివారులో రివర్ వ్యూ అనే రియల్ వెంచర్ కు సంబంధించిన యజామాని పిర్యాదు మేరకు సంతోష్ గౌడ్, రంజీత్ రావు అనే వ్యక్తులపై ఇటివల మాక్లూర్ పిఎస్ లో కేసు నమోదు చేసినట్లు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. రియల్ వెంచర్ ప్రాజెక్ట్ కు సంబంధించి దాదాపు రూ.9 కోట్ల వరకు లెక్కలు తారు మారు నేపథ్యంలో బాధితుడి పిర్యాదు మేరకు 318/4, 316 /5, బీఎన్ ఎస్ 61/ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి సంతోష్ గౌడ్ ను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసులో రంజీత్ రావును విచారిస్తున్నట్టు తెలిసింది. 9 నెలల క్రితం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో లక్షల డబ్బులు ఖర్చు చేసి మద్యం పంచి సర్పంచ్ గా గెలుపొందాడని విశ్వసనీయ సమాచారం. గతంలో బీజేపీ పార్టీ లో ఉన్న సంతోష్ గౌడ్ ఇటివల అధికార పార్టీ అయినా కాంగ్రెస్ లో ఇటీవల చేరాడు అని విమర్శలు వస్తున్నాయి.

## ఎర్రం లింగంను సన్మానించిన ఎమ్మార్వో, ఎంపీడీవో

నందిపేట్, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం కార్యదర్శిగా ఎన్నికైన నందిపేట్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు,నందిపేట్ సర్పంచ్ ఎర్రం లింగంని నందిపేట్ మండల తహసీల్దార్, ఎంపీడీవోతో పాటు నందిపేట్ మండల సర్పంచ్‌లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, దేవేందర్, సాయినాథ్, చిన్నయ్య, మహేష్, సుష్మ తదితర సర్పంచ్‌లతో పాటు మహిళా సర్పంచ్‌లు పాల్గొని ఎర్రం లింగంకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం కార్యదర్శిగా ఎర్రం లింగం మరిన్ని సేవలు అందిస్తూ సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.



## గణేష్ మంటపలను సందర్శించిన మానాల



భీమ్ గల్, బతుకమ్మ మండలం లో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వివిధ శ్రీ గణేష్ మండపాలను మాజీ డీసీసీ ప్రెసిడెంట్ మానాల మోహన్ రెడ్డి సందర్శించారు. ఆయన సందర్శించిన అన్ని మంటపల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం వినాయకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో చిల్డ్రన్స్ గణేష్ మండపాన్ని, గోన్ గోపుల గ్రామంలో సేవలాల్ యువజన సంఘం గణేష్ మండపాన్ని, భీమ్ గల్ పట్టణ కేంద్రంలో నందీశ్వర యూత్ గణేష్ మండపాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనంతరావు, మున్సిపల్ చైర్మన్ బొదిరె స్వామి, వైస్ చైర్మన్ జై జై నరసయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్ర, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, పడగల సర్పంచ్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్,గోపాల్, సురేష్, నరేందర్, సతీష్, శ్రీనివాస్, వివిధ గ్రామ సర్పంచులు, ఉపసర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు

## "హమారా ప్రసాద్" పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

సదాశివనగర్,బతుకమ్మ : కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దేశ అత్యున్నత చట్టమైన భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికగా బహిరంగంగా అత్యంత అనుచిత, అవమానకరమైన వ్యాఖ్యలు చేస్తున్నా "హమారా ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాజీ అధ్యక్షుడు బండ రాజనర్స్ మాట్లాడుతూ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఉన్న దళిత, బహుజన, ప్రజాస్వామ్యవాదుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయన్నారు. సమాజంలో వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగానూ, శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగించే విధంగానూ ఆయన ప్రవర్తన ఉందన్నారు. అంబేద్కర్ పై ఇటువంటి దుష్ప్రచారం చేయడం దేశ ద్రోహంతో సమానమన్నారు. కావున ఈ విషయంలో తక్షణమే స్పందించి, అంబేద్కర్ ని, రాజ్యాంగాన్ని అవమానించిన హమారా ప్రసాద్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అధ్యక్షులు సుంకరి రవికుమార్, ఉపాధ్యక్షులు గద్దల రాజు, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

